**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్దా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 152, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం,17-11-2023

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పనుల ప్రారంభం..



- **పల్నాటి సీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా అడుగులు వేస్తూ..**

అమరావతి: పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ, "వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకం" క్రింద... రూ. 340.26 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి కీలక అటవీ, పర్యావరణతో పాటు అన్ని అనుమతులు సాధించి 15.11.2023 న పనులకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చుట్టారు.

రూ. 340.26 కోట్ల వ్యయంతో వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపాళ్ల, సిరిగిరిపాడు. బొదిలవీడు, గంగలకుంట, కండ్లకుంట గ్రామాల పరిధిలో 24,900 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 20 వేల మంది జనాభాకు తాగునీరు అందించనున్న జగనన్న ప్రభుత్వం...

రాష్ట్రంలో పూర్తిగా పైపులైన్ల ద్వారా నీరందించే తొలి ప్రాజెక్ట్ వరికెపూడిశెల...

4 పంపుల ద్వారా 281 క్యూసెక్కుల నీటి సరఫరా.. ౖ 1.57 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 7 గ్రామాల్లోని 24.900 ఎకరాలకు సాగు నీరు.. 20,000 మంది జనాభాకు తాగునీరు. ఇప్పటికే అటవీ ప్రాంతంలో పంప్ హౌస్ నిర్మాణానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్, అటవీ, పర్యావరణ విభాగాల నుండి కీలకమైన అనుమతులతో ఇక పనులకు శ్రీకారం

వరికపూడిశెల ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా నది జలాలను మళ్లించి వెనుకబడిన మెట్ట ప్రాంతాల ప్రజల కష్టాలు తీర్చనున్న జగనన్న ప్రభుత్వం..

వన్యప్రాణి సంరక్షణ అనుమతులు సాధించిన తేదీ 19 మే 2023 అటవీ అనుమతులు సాధించిన తేదీ 06 నవంబర్ 2023

ఈ అనుమతులతో అన్ని అడ్డంకులు తొలగి పనుల ప్రారంభానికి సిద్దమైన ప్రాజెక్టు వెనుకబడిన పల్నాటి సీమ అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం చేపట్టిన చారిత్రాత్మక కార్యక్రమాలు

ప్రజలకు పాలన మరింత చేరువ చేస్తూ పాలనా వికేంద్రీకరణ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పల్నాడు జిల్లా ఏర్పాటు...

ౖ పిడుగురాళ్ల మండలం కామేపల్లిలో రూ. 500కోట్లతో 47.53 ఎకరాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు

- నాడు – నేడు క్రింద 32 పీహెచ్ సీల ఆధునికీకరణ.. కొత్తగా 7 పీహెచ్ సీ భవనాల నిర్మాణం....
- పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు రూ.200 కోట్లతో గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్ ఏర్పాటు
- ఇండో–ఇజ్రాయెల్ టెక్నాలజీతో సాగులో సరికొత్త విధానాలు, సాంకేతికతను తీసుకొస్తూ రూ. 10.69కోట్ల అంచనా వ్యయంతో 26 ఎకరాల విస్తీర్ణంలో నెకరికల్లులో ఉద్యానవన ఉత్పత్తి కేంద్రం
- 100 ఏళ్ల తర్వాత చేపట్టిన రీసర్వేలో భాగంగా జగనన్న భూహక్కు మరియు జగనన్న భూ రక్ష కార్యక్రమం ద్వారా 107 గ్రామాల్లో 5,35,866 ఎకరాల్లో రీసర్వే పూర్తి చేసి 2,72,000 హద్దు రాళ్ళు ఏర్పాటు, 88,542 మంది లబ్ధిదారులకు భూహక్కు పత్రాల జారీ..
- జిల్లా వ్యాప్తంగా 97 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం..

జిల్లా వ్యాప్తంగా 32,624 మంది లబ్ధిదారులకు 90,864 ఎకరాల భూమి యాజమాన్య హక్కు పత్రాలు సీఎం చేతుల మీదుగా జారీ, నిషేధిత జాబితా నుండి చుక్కల భూములు మరియు సెక్షన్ 22 ఏ క్రింద నమోదైన భూముల తొలగింపు, పేదలకు అసైన్డ్, ఇనామ్, లంక భూములు, భూ కొనుగోలు పథకం క్రింది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూములకు వర్తింపు

రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ. 278.28 కోట్ల వ్యయంతో పెదకూరపాడు వద్ద బ్రిడ్జి నిర్మాణంతో పాటు 6 రహదారుల పనులు.. లి రూ.412.36 కోట్ల వ్యయంతో మాచర్ల – దాచేపల్లి (జాతీయ రహదారి నం. 167డి), నాగార్జున సాగర్– దావులపల్లి (జాతీయ రహదారి నం, 565), వాడరేవు – పిడుగురాళ్ల (జాతీయ రహదారి నం. 167 A, కొండమోడు – పేరేచర్ల (జాతీయ రహదారి నం. 167 AG పరిధిలో 220.61. కి. మీ నిడివితో 4 జాతీయ రహదారుల నిర్మాణం.

ఈ 54 నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ పథకాల రూపంలో రూ.8,812 కోట్ల ప్రత్యక్ష నగదు లబ్ధి(డీబీటీ) అందించటమే కాకుండా నాన్ డిబీటీ క్రింద రూ. 3,087 కోట్ల లబ్ధి అందించిన జగనన్న ప్రభుత్వం.. మొత్తంగా డీబీటీ, నాన్ డిబీటీల ద్వారా 36,12,980 మంది లబ్ధిదారులకు అందించిన మొత్తం లబ్ధి అక్షరాల రూ. 11,900 కోట్లు.

# లంక భూములకు పట్టాలిస్తున్న సీఎం జగన్

- **దశాబ్దాల రైతుల కలలు నిజం చేసేలా లంక భూములకు పట్టాలిస్తున్న సీఎం జగన్**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** గోదావరి,కృష్ణా నదుల పరివాహక ప్రాంతాల్లో,అనేక దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న 8 జిల్లాల్లోని 9,062 ఎకరాల లంక భూములను, 17,768 మంది లబ్ధిదారులకు పట్టాలివ్వాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం,ఆయా ప్రాంతాల రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపాయని, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, శ్రీ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏడాదికి మూడు పంటలు పండే ఈ భూములు ఎంతో విలువైనవని, అయితే ఇంతవరకు వాటికి పట్టాలు, పాసుబుక్కులు లేకపోవడంతో వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు ఏవి లభించక, రైతులు ఇప్పటివరకు అష్టకష్టాలు పడుతూ వచ్చారన్నారు. తమ సమస్యను పరిష్కరించాలని రైతులు దశాబ్దాల తరబడి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం మాత్రం ఈనాటికీ శూన్యమేనని, నాటి నుండి నేటి వరకు రైతులు వాపోతూనే ఉన్నారన్నారు. లంక భూములు సాగు చేస్తున్న రైతుల సమస్యలపై వైయస్సార్సీపి ప్రభుత్వం దృష్టి సారించి, వీరు సాగు చేసుకుంటున్న భూములకు, ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 17న పట్టాలివ్వనున్నారన్న శుభవార్తను మూర్తి తెలియజేశారు.

కృష్ణాజిల్లాలో 3,570.80 ఎకరాల లంక భూముల్ని 6, 163 మంది లబ్ధిదారులకు, బాపట్ల జిల్లా లోని 1,010.18 ఎకరాలను 1401మందికి, ఎన్టీఆర్మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలలో 985.26 ఎకరాలను 1,333 మందికి, కోనసీమ జిల్లాలో 984.41 ఎకరాలను 3,003 మంది లబ్ధిదారులకు, తూర్పుగోదావరి జిల్లాలో 919.90 ఎకరాలను 3,172 మందికి, పశ్చిమగోదావరి జిల్లాలో 836.16 ఎకరాలను 1,181 మందికి, పల్నాడు జిల్లాలో 507.80 ఎకరాలను 1,116 మందికి, గుంటూరు జిల్లాలోని 247.88 ఎకరాల లంక భూములను 399 మంది లబ్ధిదారులకు మొత్తంగా కలిపి 9,062.39 ఎకరాలను 17,768 మంది రైతులకు ఈ నెల 17న పట్టాలివ్వనున్నారని శ్రీ అంకం రెడ్డి తెలియజేశారు.

తమ జీవితకాలంలో పరిష్కారం కాదనుకున్న లంక భూములకు పట్టాలిచ్చే సమస్యను, ఇంత సులభంగా సీఎం జగన్ పరిష్కరిస్తారని కలలో కూడా ఊహించలేదని, ఆయన చేసిన ఈ మేలును మేమెన్నటికీ మరిచిపోలేమని, ఆ ప్రాంతాలకు చెందిన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులు కన్నీటి పర్యంతమవుతూ, భావోద్వేగానికి గురైనారని తెలియజేశారు. దళితులు, బలహీనవర్గాలంటే జగనన్నకు ఎంత అభిమానమో, లంక భూముల సమస్య పరిష్కారంతో అర్థమవుతుందన్నారు. గతంలోని ఏ ప్రభుత్వాలు పట్టించుకోనప్పటికీ, మనసున్న జగనన్న ప్రభుత్వం ముందుకొచ్చి, దశాబ్దాల రైతుల కలలు నిజం చేసేలా, లంక భూములకు పట్టాలివ్వడం రైతులకెంతో సంతోషాన్నిచ్చిందని నారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

# అసైన్డ్ భూములకు విముక్తి కల్పించాలి

- **సీఆర్డీఏ నుంచి తప్పించి ఆర్ ఒన్ జోన్ అసైన్డ్ భూములకు విముక్తి కల్పించాలి**
- తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు యర్రబాలెం అసైన్డ్ భూ బాధితుల వినతి.

**రాజధాని వార్తలు,** తాడేపల్లి: మంగళగిరి – తాడేపల్లి కార్పోరేషన్ యర్రబాలెం సర్వే నెంబరు 774లోని ఆర్ ఒన్ జోన్ పరిధి అసైన్డ్ భూములను సీఆర్డీఏ నుంచి తప్పించి తమకు విముక్తి కల్పించాలని పలువురు అసైన్డ్ భూ బాధితులు తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందజేశారు. బుధవారం తాడేపల్లి శుభమస్తు కళ్యాణ మండపం లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధి యర్రబాలెం లోని పలువురు అసైన్డ్ భూ బాధితులు సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మను కలిసి వినతిపత్రం అందజేశారు.

గత 16 ఏళ్ల క్రితం ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం యర్రబాలెం లోని సర్వే నెంబరు 774లోని సుమారు 32ఎకరాలను అసైన్డ్ భూములుగా ప్రకటించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిపివేసిందన్నారు. వాస్తవానికి ఈ భూములు 1954 ముందు నుంచే రిజిస్ట్రేషన్ లు జరిగాయని, 2007వ సంవత్సరం వరకూ రిజిస్ట్రేషన్ లు కొనసాగాయని గుర్తు చేశారు. ఇటీవల క్యాబినెట్ లో అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరించేందుకు తీర్మానం చేశారని, అయితే యర్రబాలెం సర్వే నెంబరు 774 ఆర్ ఒన్ జోన్ లో ఉన్న అసైన్డ్ భూములు సీఆర్డీఏ పరిధిలో ఉన్న నేపథ్యంలో తామేమీ చేయలేమని జిల్లా ఉన్నతాధికారులు చెప్పారన్నారు. సీఆర్డీఏ అధికారులను అడిగితే యర్రబాలెం అసైన్డ్ భూములు ఆర్ ఒన్ జోన్ లో ఉన్నాయని, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న వారిని తామేమీ ఇబ్బంది పెట్టలేదు కదా అంటున్నారని తెలిపారు. గత 16సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన తమ అసైన్డ్ భూములకు ఇప్పటికైనా యాజమాన్యపు హక్కులు కల్పించాలని, ఆర్ ఒన్ జోన్ లోని అసైన్డ్ భూములకు కూడా విముక్తి కల్పించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ద్వారా సీఎం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతామని వారు తెలిపారు.




రాజధాని వార్తలు

# యువతకు ఉపాధి చూపండి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కంటే రికార్డు స్థాయిలో సంక్షేమం చేస్తోందని చెప్పాలి. చాలా మంది అక్షరాస్యులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు , కొంతమంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభిప్రాయం గా చూడవలసిందే. ఐతే పాఠశాలలకు నాడు నేడు వంటి కొన్ని సంక్షేమ పథకాల విషయంలో ఇది ప్రశంసనీయమ్. అలాగే %ఎంతీ% ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య సంరక్షణ స్కీం బావుందని చెప్పవచు. చాలా మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం ద్వారా విద్యను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. కానీ ఇసుక పాలసీ విషయంలో గత ప్రభుత్వం కంటే ఇసుక లభ్యత ఖరీదు గా ఉంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు దృష్టి పెట్టాలి. ఇక మద్యం మాత్రం గత ప్రభుత్వాల కంటే ఖరీదుగా ఉంది. కులాల సామాజిక ఇంజినీరింగ్ ద్వారా వివిధ వ్యక్తులకు చాలా పోస్టులు ఇవ్వడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్లస్‌గా కనిపిస్తోంది. ఉపాధి విషయానికొస్తే రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ప్రతి ఏటా జాబ్ కొరకు ఎదురు చూస్తోన్న పరిస్థితి. హైదరాబాదు లేదా బెంగళూరులో లేదా ఇంకా వేరే రాష్ట్రం లో ఉద్యోగాలను వెదుక్కునే పరిస్థితి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో గత 4 ఏళ్లలో కంపెనీలు రాలేదని యువతో వాపోతోంది. కానీ ప్రభుత్వమేమో గ్రామ సచివాలయం , వాలంటీర్ ఉద్యోగాల ద్వారా దాదాపు 4 లక్షల ఉద్యోగాలు సృష్టించామని ధీమాగా చెప్తోంది.

మరి ఎన్నో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందనేది సత్యం. మొత్తమ్మీద ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి కంటే సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆశిద్దాం. లేక పోతే ప్రజల అగ్రహాలను ఎదుర్కోవలసిందే . ..

## మా బీసీలకు మీరే కావాలి

- మా బీసీలకు మీరే కావాలి జగనన్న-మళ్లీ మా సీఎంగా మీరే రావాలి జగనన్న

దేశ జనాభాలో 54 శాతంగా ఉండి, అన్ని రంగాలలో, అన్ని విధాలా వెనుకబడి ఉన్న, బలహీన వర్గాలమైన మా బీసీలకు మీరు సీఎం అయినాకే మా పిల్లల చదువులు బాగున్నాయి.. చిన్నవే అయినా, మా వ్యాపారాలు–వ్యవసాయం బాగున్నాయి... మా ఇంటిల్లపాది ఆరోగ్యం బాగుండేలా, అన్నీ నువ్వె అండగా ఉంటున్నావ్... నవరత్నాల పథకాలతో నేరుగా మా అకౌంట్లలో నగదు బదిలీ చేసి ఆదుకుంటున్నావ్... దానితో మా 139 బీసీ కులాల వాళ్లకు కడుపునిండా తిండి, చేతినిండా పని దొరికి, కంటి నిండా నిద్రపోతూ ఎంతో సంతృప్తిగా ఉంటున్నామని, ప్రముఖ బీసీ నేత,నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి సంతోషం వ్యక్తపరిచారు. జనాభా లెక్కల సేకరణలో అన్ని కులాల జనాభా ఎంతెంతో తెలిస్తేనే వాళ్లకు బడ్జెట్లో గాని, ప్రజాప్రతినిధులుగా పదవులు, హోదాల్లో గాని,కనీస అవసరాలతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో గాని వాటా, కోటాలను సమకూర్చడం కుదురుతుందని, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనగా ఉన్నదన్నారు. బీహార్ తర్వాత ఏపీలో జనగణనలో కుల గణనను వెంటనే చేపట్టి,చరిత్ర సృష్టించిన జగనన్నకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతూనే, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళకు సబ్కోటా కావాలని సవరణ కోరి, బలహీనవర్గాలకు చెందిన మా బీసీ మహిళలు కూడా చట్టసభల్లో ఉండాలన్న సీఎం జగనన్నకు మా కృతజ్ఞతాభివందనాలన్నారు. మా అవసరాలేంటో మాకే తెలియని, మా ఆకాంక్షల్ని బలంగా దేశానికి ఎలా చెప్పాలో తెలియని, అన్ని రంగాలలో బలహీనులమైన మా బీసీలకు, పంచాయితీ నుండి పార్లమెంటు వరకు అన్ని స్థాయిల్లో రిజర్వేషన్లు ఉండాల్సిందేనంటున్నారు.. మన జగనన్న... ముఖ్యంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో చట్టసభల్లో బీసీలకు, వారి జనాభా దామాషా మేరకు, 50 శాతం రిజర్వేషన్లు ఉండాలన్న, చారిత్రాత్మక ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించినందుకు, మా బీసీలందరం కృతజ్ఞులమై ఉంటామన్నారు.

సీఎం జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో పేదలు, బడుగులందరి సంక్షేమం, అభివృద్ధిల కోసం నగదు బదిలీ (డిబిటి) విధానంలో రూ2.38 లక్షల కోట్లు, నగదు బదిలీయేతర(నాన్ డిబిటి ) విధానంలో మరో రూ2.33 లక్షల కోట్లు, మొత్తంగా రూ 4.71 లక్షల కోట్లు ఖర్చుపెట్టి, కుల, మత, ప్రాంత, పార్టీ వంటి వివక్షతలకు తావు లేకుండా, అవినీతికి, ఎవరి సిఫారసులకు ఆస్కారం లేకుండా, అర్హతలే ప్రాతిపదికగా, ప్రజలందరి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న మీకు, మా అందరి పేదలు బడుగుల పక్షాన లాల్ సలాం.. నీల్సలామ్లు... తెలుపుతున్నామన్నారు. మా పెత్తందారీ బహుజనవాద, సామ్యవాద పార్టీల నాయకులు మీతో కలిసి రామంటున్నప్పటికీ, పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలమైన మేమంతా, మీ హస్తాల్ని బలోపేతం చేసేలా, మీ కండగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. మా నమ్మకం మీరే జగనన్న... అన్ని విధాలా మమ్ములను ఆదుకుంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మీ పైనే మా విశ్వాసం జగనన్న...అంటూ అన్ని వర్గాల ప్రజలు జై జగన్.. జై జై జగన్... అంటూ జగన్ నినాదాలతో జేజేలు పలుకుతున్నారన్నారు

అందుకే మన పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ... చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో, వేరే పార్టీల నాయకులు ఎవరు ఎన్నెన్ని అబద్ధాలు చెప్పినా వినకుండా, జగనన్న ప్రభుత్వం వల్ల నేరుగా, మా కుటుంబాలకు మాకు ఎంతగానో లబ్ది/మేళ్లు జరిగాయి కాబట్టి, మాకు మేమే అందరం కూడబలుక్కొని, వేల సంఖ్యలో పాల్గొని, బస్సు యాత్రను జైత్రయాత్రలా సాగిస్తున్నామన్నారు. ప్రతిరోజు యాత్ర ముగింపు లో, రాష్ట్రంలో మూడు ప్రాంతాల లోని, మూడు నియోజకవర్గాల కేంద్రాల్లో జరిగే బహిరంగ సభలకు భారీ ఎత్తున పాల్గొంటూ, మా పేదలు, బడుగుల పక్షాన మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నారాయణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

## రాజధానిలో పైపుల చోరీ కేసులో ముగ్గురు అరెస్టు.

తుళ్లూరు: రాజధాని అమరావతి ప్రాంతంలో పైపులను చోరీ చేసి అమ్ముకుంటున్న ముగ్గురు దొంగలను తుళ్లూరు సి ఐ ఆనందరావు నేతృత్వంలో అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం తుళ్లూరు సిఐ ఆనందరావు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ తుళ్ళూరు మండలంలో రాజధాని అమరావతి లో ఐరన్ వాటర్ పైపులు తస్కరించిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గ్యాస్ కటర్ తో ఐరన్ పైపులు ముక్కలు ముక్కలుగా చేసి స్క్రాప్ క్రింది అమ్ముకుంటున్నారని, అయినవోలు దొండపాడు ప్రాంతాల్లో 3, 90,000 విలువ ఉంటుంది అన్నారు. బి ఎస్ ఆర్ కంపెనీకి చెందిన ప్రతినిధులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మంగళగిరి మండలం కొలనుకొండ గ్రామానికి చెందిన రామిశెట్టి కృష్ణారావు ఈ దొంగతనాలకు ప్రధాన మూల కారకుడు అని సీఐ వెల్లడించారు. దుగ్గిరాల మండలం చిలుమూరు గ్రామానికి చెందిన గ్యాస్ కట్టర్ షేక్ ఫిరోజ్ తో పాటు తాడేపల్లి మండలం పూల మార్కెట్ కు చెందిన బా రెడ్డి రామిరెడ్డి స్క్రాప్ కొనుగోలు చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి ...వీళ్ళందరూ ఈ దొంగతనాలకు పాల్పడినట్టు వెల్లడించారుఈ కేసుకు సంబంధించి మరి కొంతమంది పరారీలో ఉన్నట్టు తెలిపారు.

# Rythu Bharosa Kendram (RBK) - Does it really deserve awards ? - Part 10

Farmers registering their crops in Kharif and Rabi seasons respectively in RBKs is called e-crop registration. As observed in Kollipara mandal, nearly 19000 acres in kharif (6800 farmers) and 15000 acres in Rabi (5800 farmers) with coverage of over 95% registered with e-crop system. I am sure this will be the situation across the state. No doubt, it's a remarkable achievement. RBK team deserves applauds for this feat.

e-crop registration happens in 4 steps- Web land data download, survey numbers selection, crop booking and e-KYC. The first two steps are administrative issues and farmer involvement in there in next two steps. RBK can do e-crop registration only after opening the window by central team. As gathered from the field, the e-crop dates given by central team and real showing dates often mismatch, resulting in last minute rush and erroneous registrations. For example, Banana plantations started in Kollipara mandal a month back, still e-crop registrations window is not open.

Initially it was proposed to take each land parcel photo with coordinates for e-crop registration, as it was not successful,



general crop picture is enclosed which will not serve any purpose. RBK in charges are expected to visit fields for e-crop registration. Seldom its happening and mostly registrations are based on farmers inputs and secondary data. Nothing wrong in it and in fact if available technology like google maps etc., are put into use and super impose survey numbers, the same exercise can be done much faster with much lesser deployment of resources.

The technology deployment is for the welfare and convenience of the cultivators. As gathered, in some districts 80% and overall, 65% are tenant farmers and e-crop registration by and large excluding them. For cultivator to register under e-crop, he must furnish crop cultivator rights cards (CCRC). As for studies conducted and published recently, less than 10% cultivators only could get CCRC. Hence most tenant farmers are out of reach for e-crop and subsequent services such MSP sale, flood loss compensation, crop insurance, Zero Interest Loans and host of services contemplated through RBKs. Though VRAs are empowered to cultivator certificate, they are reluctant exercise powers vested fearing the outrage of landlords.

Earlier this problem was not much, as e-crop registration is linked only to a few services. Once e-crop is projected as one stop solution for delivery of host of services, the landlords are reluctant to formalize the tenant farming.

In fact, e-crop/RBK is not an invention as projected by self-proclaimed creator of these. e-crop is existence for the last 8-9 years and RBKs in the form of PACS for generations. Instead of strengthening/relooking at the existing institutions, putting them on ventilator and promoting new systems, mainly to impress upon the political system became an order of they for the administration in our country. Unfortunately, even before delivery they are claiming the program as success, lobbying to get awards and promoting to get it replicated in other states.

Now it is for the public to decide whether these types of activities deserve awards.

\- BBC

## రెండు మాసాల్లోగా ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డు పటిష్టత పనులు పూర్తి చేయాలి:సిఎస్

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై గల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ఘాట్ రోడ్డు పటిష్టత పనులను రెండు మాసాల్లోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ఇంద్రకీలాద్రిపై గల శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు పటిష్టత పనులపై ఆయన అధికారులతో సమీక్షించారు.భక్తులకు అసౌకర్యం కలగని రీతిలో ఘాట్ రోడ్డు పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసేందుకు టెండర్ల ప్రక్రియను మొదలు పెట్టాలని ఆదేశించారు.చిన్న ఘాట్ రోడ్డే అయినందున త్వరిత గతిన పటిష్టమైన రాక్ మిటిగేషన్ పనులు చేపట్టాలని అన్నారు. గతంలో తిరుమల కొండ ఘాట్ రోడ్డుపై కొండచర్యలు విరిగిపడి పెద్ద పెద్ద బండరాళ్ళు దిగువ రెండు మూడు వరసల్లో ఘాట్ రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నదని గుర్తు చేశారు.అటువంటి ప్రమాదాలను ముందుగానే తెలుసుకుని అప్రమత్తమై ట్రాఫిక్ ను నియంత్రించేందుకు కొండ చర్యలు విరిగిపడే అవకాశం ఉన్నచోట్ల సెన్సార్లను ఏర్పాటు చేయగా వాటి ద్వారా అలాంటి ప్రమాదాలను రెండు మూడు గంటల ముందుగానే తెలిసుకుని ట్రాఫిక్ ను నియంత్రించి ఆప్రమాదాలను అధికమించడం జరుగుతోందని సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు.అదే రీతిలో ఇంద్రకీలాద్రిపై కూడా అలాంటి అవసరం ఉంటుందేమో పరిశీలన చేయాలని సిఎస్ అధికారులకు సూచించారు. అనంతరం ఇంద్రకీలాద్రిపై మాస్టర్ ప్రణాళిక అమలులో భాగంగా చేపడుతున్నఎలివేటెడ్ క్యూ కాంప్లెక్సు నిర్మాణం,మల్టీలెవెల్ వాహనాల పార్కింగ్ విధానం,శివాలయం పునరుద్ధరణ, ప్రసాదం పోటు నిర్మాణ పనులు మొదలైన పనుల వివరాలను సిఎస్ జవహర్ రెడ్డి దేవాదాయశాఖ అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈసమావేశంలో దేవాదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 2కోట్ల రూ.ల అంచనా వ్యయంతో 180 మీటర్ల పొడవున ఈఘాట్ రోడ్డును పటిష్టం చేయనున్నట్టు వివరించారు.అదే విధంగా దేవాలయంలో చేపడుతున్నఇతర అభివృద్ధి పనులను సిఎస్ కు వివరించారు.ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు,విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఘాట్ రోడ్డు పటిష్టతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఇంకా ఈసమావేశంలో విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్,శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ఈఓ కెఎస్.రామారావు,మున్సిపల్ కార్పొరేషన్ సిఇ ప్రభాకర రావు,దేవాదాయశాఖ ఇఇలు కోటేశ్వరరావు,రమ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల సహాయ కేంద్రమును ప్రారంభించిన డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాల్లో ఓటర్ల సహాయ కేంద్రాన్ని పూర్వ ఎన్నికల అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. ప్రారంభ సభ కు సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు.ఓటర్ల అవగాహన కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004250264 ను ఆవిష్కరించారు. వాట్సాప్ నెంబర్ 8790005577 ను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి, నూతనంగా ఓటర్లుగా నమోదు కావడానికి, అనర్హత ఓట్లను తొలగించుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ను వాట్సాప్ నెంబర్ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డిసెంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూతుల వద్ద ఓట్ల పరిశీలన కార్యక్రమం అధికారికంగా జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం వైఎస్ జగన్ ఏలూరు జిల్లా నూజివీడు పర్యటన 17 న..

- 2003కు ముందు అసైన్‌మెంట్ భూములకు హక్కు కల్పించడం
- కొత్త అసైన్‌మెంట్ భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం

తాడేపల్లి : ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి నూజివీడు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగం అనంతరం 2003కు ముందు అసైన్‌మెంట్ భూములకు హక్కు కల్పించడం, కొత్త అసైన్‌మెంట్ భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం, కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పదవీ కాలం పొడిగింపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ హెరియల్ నదీమ్ అహ్మద్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా హెరియల్ నదీమ్ అహ్మద్ 2021 జూలై 28 వ బాధ్యతలు చేపట్టి 2023 జూలై 27 వ వరకూ రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. అయితే 2023 జూలై 27 వ తేదీతో ఆయన పదవీకారం ముగిసిన నేపథ్యంలో తిరిగి ఆయనే ఆ పదవిలో తదుపరి ఉత్తర్వుల వరకూ కొనసాగాలని ఆదేశిస్తూ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. ఎండి ఇమ్తియాజ్ జి.ఓ.ఆర్టి.సంఖ్య.237 ను ఈ నెల 10 న జారీచేశారు.

## సిఎస్ జవహర్ రెడ్డిని కలిసిన ఇద్దరు కన్ఫర్మ్‌డ్ ఐఏఎస్ లు



అమరావతి: ఇటీవల కన్ఫర్మ్‌డ్ ఐఏఎస్ హెూదా పొందిన కె.నీలకంఠా రెడ్డి , బి.అనిల్ కుమార్ లు విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.




# మా బీసీలకు మీరే కావాలి జగనన్న-మళ్లీ మా సీఎంగా మీరే రావాలి జగనన్న

**రాజధాని వార్తలు, అమరావతి:**
దేశ జనాభాలో 54 శాతంగా ఉండి, అన్ని రంగాలలో, అన్ని విధాలా వెనుకబడి ఉన్న, బలహీన వర్గాలమైన మా బీసీలకు మీరు సీఎం అయినాకే మా పిల్లల చదువులు బాగున్నాయి.. చిన్నవే అయినా, మా వ్యాపారాలు–వ్యవసాయం బాగున్నాయి... మా ఇంటిల్లపాది ఆరోగ్యం బాగుండేలా, అన్నీ నువ్వె అండగా ఉ ంటున్నావ్... నవరత్నాల పథకాలతో నేరుగా మా అకౌంట్లలో నగదు బదిలీ చేసి ఆదుకుంటున్నావ్... దానితో మా 139 బీసీ కులాల వాళ్లకు కడుపునిండా తిండి, చేతినిండా పని దొరికి, కంటి నిండా నిద్రపోతూ ఎంతో సంతృప్తిగా ఉంటున్నామని, ప్రముఖ బీసీ నేత,నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి సంతోషం వ్యక్తపరిచారు. జనాభా లెక్కల సేకరణలో అన్ని కులాల జనాభా ఎంతెంతో తెలిస్తేనే వాళ్లకు బడ్జెట్లో గాని, ప్రజాప్రతినిధులుగా పదవులు, హెూదాల్లో గాని,కనీస అవసరాలతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో గాని వాటా, కోటాలను సమకూర్చడం కుదురుతుందని, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనగా ఉ న్నదన్నారు. బీహార్ తర్వాత ఏపీలో జనగణనలో కుల గణనను వెంటనే చేపట్టి,చరిత్ర సృష్టించిన జగనన్నకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతూనే, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళకు సబ్కోటా కావాలని సవరణ కోరి, బలహీనవర్గాలకు చెందిన మా బీసీ మహిళలు కూడా చట్టసభల్లో ఉండాలన్న సీఎం జగనన్నకు మా కృతజ్ఞతాభివందనాలన్నారు. మా అవసరాలేంటో మాకే తెలియని, మా ఆకాంక్షల్ని బలంగా దేశానికి ఎలా చెప్పాలో తెలియని, అన్ని రంగాలలో బలహీనులమైన మా బీసీలకు, పంచాయితీ నుండి పార్లమెంటు వరకు అన్ని స్థాయిల్లో రిజర్వేషన్లు ఉండాల్సిందేనంటున్నారు.. మన జగనన్న... ముఖ్యంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో చట్టసభల్లో బీసీలకు, వారి జనాభా దామాషా మేరకు, 50 శాతం రిజర్వేషన్లు ఉ ండాలన్న, చారిత్రాత్మక ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించినందుకు, మా బీసీలందరం కృతజ్ఞులమై ఉంటామన్నారు.

సీఎం జగన్ నాలుగున్నర ఏళ్ల పాలనలో పేదలు, బడుగులందరి సంక్షేమం, అభివృద్ధిల కోసం నగదు బదిలీ (డిబిటి) విధానంలో రూ2.38 లక్షల కోట్లు, నగదు బదిలీయేతర(నాన్ డిబిటి ) విధానంలో మరో రూ2.33 లక్షల కోట్లు, మొత్తంగా రూ 4.71 లక్షల కోట్లు ఖర్చుపెట్టి, కుల, మత, ప్రాంత, పార్టీ వంటి వివక్షతలకు తావు లేకుండా, అవినీతికి, ఎవరి సిఫారసులకు ఆస్కారం లేకుండా, అర్హతలే ప్రాతిపదికగా, ప్రజలందరి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న మీకు, మా అందరి పేదలు బడుగుల పక్షాన లాల్ సలాం.. నీల్సలామ్లు... తెలుపుతున్నామన్నారు. మా పెత్తందారీ బహుజనవాద, సామ్యవాద పార్టీల నాయకులు మీతో కలిసి రామంటున్నప్పటికీ, పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలమైన మేమంతా, మీ హస్తాల్ని బలోపేతం చేసేలా, మీ కండగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. మా నమ్మకం మీరే జగనన్న... అన్ని విధాలా మమ్ములను ఆదుకుంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మీ పైనే మా విశ్వాసం జగనన్న...అంటూ అన్ని వర్గాల ప్రజలు జై జగన్.. జై జై జగన్... అంటూ జగన్ నినాదాలతో జేజేలు పలుకుతున్నారన్నారు

అందుకే మన పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ... చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో, వేరే పార్టీల నాయకులు ఎవరు ఎన్నెన్ని అబద్ధాలు చెప్పినా వినకుండా, జగనన్న ప్రభుత్వం వల్ల నేరుగా, మా కుటుంబాలకు మాకు ఎంతగానో లబ్ది/మేళ్లు జరిగాయి కాబట్టి, మాకు మేమే అందరం కూడబలుక్కొని, వేల సంఖ్యలో పాల్గొని, బస్సు యాత్రను జైత్రయాత్రలా సాగిస్తున్నామన్నారు. ప్రతిరోజు యాత్ర ముగింపు లో, రాష్ట్రంలో మూడు ప్రాంతాల లోని, మూడు నియోజకవర్గాల కేంద్రాల్లో జరిగే బహిరంగ సభలకు భారీ ఎత్తున పాల్గొంటూ, మా పేదలు, బడుగుల పక్షాన మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నారాయణమూర్తి హర్షం వ్యక్తం

# 21బీసీ కులాల భౌగోళిక పరిమితులు రద్దు చేసిన బీసీల ద్రోహి

- 21బీసీ కులాల భౌగోళిక పరిమితులు రద్దు చేసిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి
- ఒక కులాన్ని ఒక ప్రాంతానికి పరిమితం చేసే కుట్ర
- బీసీలకు విద్య, వైద్యం, ఉపాధి అందకుండా చేయడమే జగన్ ఆలోచన
- కింజరాపు అచ్చెన్నాయుడు

**మంగళగిరి:**
జగన్ రెడ్డి బీసీల ద్రోహి అని మొదటి నుండి టీడీపీ చెప్తూనే ఉంది. రాష్ట్రంలోని 21 బీసీ కులాలకు భౌగోళిక పరిమితులు రద్దు చేయడమంటే వారి వెన్నెముక విరిచినట్లే. జీవనోపాధి కోసం పక్క ప్రాంతాలకు వెళ్లేవారి పరిస్థితి ఏంటి.? జగన్ తీసుకున్న నిర్ణయంతో 21 బీసీ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కులాలకు ఉన్న పరిమితులు రద్దు చేయడం వల్ల విద్య, వైద్యం, రాజకీయంతో పాటు అన్ని విధాలా నష్టపోయే ప్రమాదం ఉ ంది. విద్యార్థులు రిజర్వేషన్లు కోల్పోతారు. విద్య పరంగా తీవ్రంగా నష్టపోతారు. ప్రస్తుతం ఉన్న విధానంతో ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటి.? ఒక కులాన్ని ఒక ప్రాంతానికే పరిమితం చేసేందుకు కుట్ర చేస్తున్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రలు చేస్తుంది ఇందుకేనా.? ఇప్పటికే స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు రద్దు చేయడం వల్ల 16,800 పదవులను బీసీలు కోల్పోయారు. బీసీలకు పీజీ చదువులకు రియంబర్స్మెంట్ రద్దు చేశారు. విదేశీ విద్య దూరం చేశారు. కార్పొరేషన్లు నాశనం చేసి బీసీలను రోడ్డున పడేసారు. 74 మంది బీసీలను హత్య చేశారు. ఇప్పుడు భౌ గోళిక పరిమితులు రద్దు చేసి మరో అన్యాయానికి ఒడిగట్టారు. ఇందుకేనా నా బీసీలు అంటూ వేదికలపై ఉపన్యాసాలు.? ఇందుకేనా కుల గణన అంటూ నాటకాలు? బీసీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న జగన్ రెడ్డికి రాజకీయంగా బీసీలే సమాధి కడతారు. బీసీల సత్తా ఎలా ఉంటుందో వైసీపీకి చూపిస్తాం.

# రాష్ట్ర గవర్నర్ కు లేఖ

- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు రాష్ట్రంలో గిరిజనులపై జరుగుతున్న దాడులు-హత్యలు, హత్యాచారాల గురించి లేఖ
- ఎం. దారు నాయక్, దొన్ను దొర మొగిలి కల్లయ్య
- రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,
- టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు (ఏజెన్సీ)
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి




**రాజధాని వార్తలు, విజయవాడ:**రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లుగా గిరిజనులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు పెరిగిపోయాయి. గిరిజనులపై విచక్షణా రహితంగా దాడులు జరుగుతున్న ప్రభుత్వం మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం గిరిజనులకు ప్రసాదించిన హక్కులు కాలరాయబడుతున్నాయి.

గిరిజనులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గిరిజనులకు మాత్రమే కల్పించే జీవో నెం.3 ను సుప్రీంకోర్టు రద్దు చేస్తే ప్రక్క రాష్ట్ర ప్రభుత్వాలు అప్పీల్ చేయగా వైకాపా ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదు. గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. దాదాపు 16 గిరిజన సంక్షేమ పథకాలను వైకాపా రద్దు చేసింది. రాష్ట్రంలో అనేక గ్రామాలలో విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక గిరిజనులు ప్రక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారు.

రాష్ట్రంలో గిరిజనులపై జరిగిన కొన్ని దాడులు మీ దృష్టిలో పెడుతున్నా...

- కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, కే కొత్తపాళెం గ్రామంలో ముగ్గురు యానాది మహిళలపై దాడులకు పాల్పడ్డారు.
- ప్రకాశం జిల్లా, ఒంగోలులో గిరిజన యువకుడు నవీన్పై దాడి చేసి నోట్లో మూత్ర విసర్జన చేశారు.
- కర్నూలులో భర్త కళ్లెదుటే గిరిజన ఆడబిడ్డపై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు.
- గుంటూరు జిల్లా, నకరికల్లు, శివాపురం తండాలో రమావత్ మంత్రీబాయిని వైసీపీ నాయకుడు శ్రీనివాస రెడ్డి ట్రాక్టర్ తొక్కించి హత్య చేశాడు.
- గుంటూరు జిల్లా, వినుకొండ మండలం, గరికపాడు లో సాంబశివరావు మూడావత్ అనే గిరిజనుడిపై అక్రమ కేసు బనాయించారు.
- కృష్ణా జిల్లా, తిరువూరు, గంపలగూడెం లో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడని బాణావత్ లక్ష్మణరావుపై అక్రమ కేసు పెట్టారు.
- గుంటూరు జిల్లా, మాచర్ల, కారంపూడి తండా లో ముదావత్ శివ పై దాడి చేశారు.
- గుంటూరు జిల్లా వినుకొండ బొల్లాపల్లిలో కేతావత్ శంకురబాయిను వేదింపులకు గురిచేశాడు.
- నెల్లూరు జిల్లా, సర్వేపల్లి, వెంకటాచలంలో యానాది కులంకు చెందిన ఈగ మహేష్పై దాడి చేసారు.
- తూర్పుగోదావరి జిల్లా, రంపచోడవరం, గంగవరంలో కొండకాపు కు చెందిన కనిగిరి రాజబాబుపై దాడి చేశారు.
- ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం, డోర్నాల, బోడేనాయక్ తండా, బొమ్మలపురంలో దేశావత్ కృష్ణ నాయక్ భూమిని కబ్జా చేశారు.
- అనంతపురం, ముడిగుబ్బ, రామస్వామి తండాలో హేమలతా బాయిని ఉద్యోగం నుంచి తొలగించి వేదించారు.
- ప్రకాశం జిల్లా, లింగసముద్రం, ఎంగలపురంలో జగన్నాదం సురేష్ అనే గిరిజనుడిని వేదింపులకు గురిచేశారు.
- కృష్ణా జిల్లా, తిరువూరు, కె.కొండూరులో భూక్యా కృష్ణ ను వేధింపులకు గురిచేశారు.

ఈ నేపథ్యంలో గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించండి. రద్దు చేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలు తిరిగి పున:ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోండి. అంతేకాకుండా, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గిరిజన బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోండి.

# పెతందార్లకు ధీటుగా మా పిల్లలు చదువుకోవడం తప్పా ?

- పేద పిల్లలు చదువుకుంటే టీడీపీ, జనసేనలకు ఎందుకు కడుపు మంట..?
- పేదల కడుపు కొట్టేందుకు టీడీపీ, జనసేన కుట్రలు
- డీబీటీ ద్వారా పేదలకు సంక్షేమం ఇస్తుంటే అవినీతి అంటూ ఏడుపులా?
- పనీ పాటా లేని పవన్ కల్యాణ్ చెంచా నాదెండ్ల మనోహర్ అవినీతి అంటూ గగ్గోలు
- పేదలపై టీడీపీ, జనసేనలకు ఎందుకింత కక్ష..?
- మీ పిల్లలైతే అమెరికా, లండన్లలో చదువుకో వచ్చా..?: మంత్రి శ్రీ జోగి రమేష్
- సామాజిక సాధికార సదస్సులో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ జోగి రమేష్

**రాజధాని వార్తలు,** పొన్నూరు.పెతందార్లకు ధీటుగా మా పిల్లలు చదువుకోవడం తప్పా..? పవన్ కల్యాణ్ చెంచా నాదెండ్ల మనోహర్ ప్రెస్మీట్ పెట్టి విద్యా కానుక కిట్లు ఇవ్వడం తప్పంటున్నాడు.

నాదెండ్ల మనోహర్కి చెప్తున్నా..మా బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీల పిల్లలు తలెత్తుకుని తిరుగుతుంటే ఓర్వలేరా మీరా? పెతందార్లకు ధీటుగా మా పిల్లలు చదువుకోవడం తప్పా..? మేమేం పాపం చేశాం?మా జగనన్న మా పిలల్లకు స్కూల్ బ్యాగ్, పుస్తకాలు ఇవ్వకూడదా? పేదలపై మీరు కక్ష కట్టారు..మీ పిల్లలైతే అమెరికాలో చదువుకో వచ్చా..మా పిల్లలకు జగనన్న ఇంగ్లీష్ మీడియం చెప్పిస్తుంటే మీకెందుకు కడుపుమంట..? మీరెంత మంది పొత్తులు పెట్టుకుని దొర్లాడుతూ వచ్చినా మేమంతా ఒక్కతాటిపైకి వచ్చి 175 స్థానాలను గెలిపించుకుంటాం. ఎవరడ్డు వచ్చినా, ఎంత మంది కలిసి వచ్చినా మా గెలుపును ఆపలేరు.

**సామాజిక సాధికార యాత్రపై ప్రతిపక్షాలు నోరు తెరవలేకపోతున్నాయ్**

గత నెల 26 తేదీ నుంచి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో సామాజిక సాధికార యాత్ర కొనసాగుతోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరం ఏకతాటిపైకి వచ్చి చేస్తున్న ఈ యాత్రకు అపూర్వ స్పందన లభిస్తోంది. కేవలం జగనన్న కటౌట్ పెట్టి యాత్ర చేస్తేనే ఇంత స్పందన వచ్చింది. ఇక జగనన్న రంగంలోకి దిగితే ఇక వాళ్ల పరిస్థితి ఏంటో మీరే ఊహించుకోండి. ఈ రాష్ట్రంలో అసలు ప్రతిపక్షం ఉందా? చంద్రబాబు జైలు నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్లాడు..ఆయన పిల్లాడు లోకేశ్ ఎటుపోయాడో తెలియదు.ఇక పవన్ కల్యాణ్ ఎక్కడున్నాడో తెలియదు...75 ఏళ్ల భారతదేశ చరిత్రలో మన జగనన్నలా సామాజిక న్యాయం చేసిన ముఖ్యమంత్రి ఆయనొక్కరే. మేం 26 నుంచి పర్యటన చేస్తుంటే...ప్రతిపక్షాలు ఒక్కరన్నా సామాజిక న్యాయం గురించి కనీసం మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నాయి.

రాష్ట్రంలో 25 మంది మంత్రులుంటే వారిలో 17 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే. నలుగురు బీసీలను అత్యున్నత రాజ్యసభకు పంపిన నాయకుడు మా జగనన్న. స్పీకర్, మండలి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానం ఎంపికలో సామాజిక న్యాయానికి ఆయన పెద్ద పీట వేశారు.

Reach our viewers
via
rajadhanivartalu.com

# తప్పుచేసిన అధికారి కోర్టుబోనులో నిలబడక తప్పదు...

- అధికారం కోల్పోగానే జగన్ రెడ్డి రాష్ట్రం విడిచి పారిపోతాడు.. చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న కొందరు పోలీస్.. సీఐడీ అధికారులు ఎక్కడికి వెళ్తారు?
- టీడీపీప్రభుత్వం వచ్చిన వెంటనే తప్పుచేసిన ప్రతి పోలీస్ అధికారి కోర్టుబోనులో నిలబడక తప్పదు.. శిక్ష అనుభవించక తప్పదు
- 10 నెలల క్రితం పెట్టిన తప్పుడు కేసులో ఇప్పుడు బీటెక్ రవిని అరెస్ట్ చేయడం జగన్ రెడ్డి ఓటమిభయానికి నిదర్శనం
- ప్రజలు.. ప్రతిపక్షాలు.. మీడియాపై కక్షసాధింపులకు పాల్పడటానికేనా జగన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చింది?
- జగన్ రెడ్డి తన నాలుగేళ్లపాలనంతా రాజకీయ కక్షసాధింపులతోనే సరిపెట్టాడు.

మంగళగిరి: ఓటమి భయంతోనే జగన్ రెడ్డి తప్పుడు కేసులు, అక్రమఅరెస్టుల్ని నమ్ముకు న్నాడని, నాలుగున్నరేళ్ల పాలనా కాలాన్ని కేవలం రాజకీయ కక్షసాధింపులకే వెచ్చించిన ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని, విజిలెన్స్.. సీఐడీ.. సీబీసీఐడీ.. పోలీస్ విభాగాలను తన స్వార్థానికి, తన కక్ష సాధింపులకు వాడుకుంటూ, అభివృద్ధి సంక్షేమాలను పూర్తిగా విస్మరించాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉ మామహేశ్వరరావు తెలిపారు.

“ జగన్ రెడ్డి పిచ్చిపట్టిన వాడిలా ప్రవర్తిస్తున్నాడు అనడానికి టీడీపీ నేతల అక్రమ అరెస్టులే నిదర్శనం. 10 నెలల క్రితం కేసు పెట్టడమేంటి...ఇప్పుడు కడప లో టీడీపీనేత బీటెక్ రవిని అరెస్ట్ చేయడమేంటి? తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల ప్రకారం నడుచుకుంటూ.. పాలకుల రాజకీయ కక్షసాధింపులకోసం పనిచేస్తున్న ఏ అధికారిని..ఏ విభాగాన్ని వదిలిపెట్టం. తప్పుడు పనులుచేసేవారికి సహకరిస్తూ తప్పుల మీద తప్పులు చేస్తున్న అధికారులందరూ కచ్చితంగా న్యాయస్థానాల్లో నిలబడతారు... జైళ్లలో శిక్ష అనుభవిస్తారు. ప్రలోభాలు.. పదవు లు..ఎరవేసి ఇప్పుడు అధికారులతో పనిచేయించుకుంటున్న జగన్ రెడ్డి, అధికారం కోల్పోగానే రాష్ట్రం నుంచి పారిపోతాడు. అతని మాట విని రాజ్యాంగాని కి విరుద్ధంగా..చట్టవ్యతిరేకంగా పనిచేసే అధికారులు ఎక్కడికి వెళ్తారు? చట్టాన్ని అతిక్రమించి.. జగన్ రెడ్డి మెప్పుకోసం అతను విసిరే ఎంగిలి మెతుకులకోసం ఆశ పడి హద్దులుమీరి పనిచేసే అధికారులు మాత్రం కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకుంటారు. జగన్ రెడ్డి అధికారానికి.. అక్రమ అరెస్టులకు టీడీపీ భయప డదు. తెలుగుదేశం నేతలమైన మేమంతా ఎప్పుడూ ప్రజలపక్షాన పోరాడుతూ.,. ప్రజల్లోనే ఉంటాం. మమ్మల్ని మా పోరాటాన్ని జగన్ రెడ్డి తప్పుడు కేసులు ..అక్రమ అరెస్ట్ లతో అడ్డుకోలేడు.

**హద్దులుదాటి వ్యవహరిస్తూ జగన్ రెడ్డి కిరాయి సైన్యంలా పనిచేస్తున్న ఏ పోలీస్ అధికారిని వదిలిపెట్టం**

టీడీపీ నేతల్లో జగన్ రెడ్డి ఎవరిని వదిలిపెట్టాడు చెప్పండి? అచ్చెన్నాయుడు.. కొల్లు రవీంద్ర...యనమల రామకృష్ణుడు.. కాలవ శ్రీనివాసులు.. చినరాజప్ప.. అయ్యన్నపాత్రుడు ఇలా అందరిపై తప్పుడు కేసులు పెట్టించాడు. సీఐడీ అధికారులు అర్థరాత్రి గోడలు దూకి వెళ్లి మరీ అచ్చెన్నాయుడుని అరెస్ట్ చేశారు. ఈ విధంగా హద్దుదాటి వ్యవహరిస్తున్న ఏ పోలీస్ అధికారిని వదిలిపెట్టం. ఎస్సై నుంచి ఎస్పీవరకు ఎవరినీ వదిలిపెట్టం. సీఐడీ అధికారులు.. కొందరు పోలీస్ అధి కారులు జగన్ రెడ్డి కిరాయి సైన్యంలా పనిచేస్తున్నారు. వైసీపీ మేనిఫెస్టోపై.. జగన్ రెడ్డి ఫోటోపై ప్రమాణం చేసి పోలీసులు విధుల్లో చేరారా..లేక రాజ్యాంగంపై ప్రమాణం చేసి పోలీసులుగా మారారా? సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పాడనో..మరో రెడ్డి చెప్పాడనో ఇష్టానుసారం పనిచేస్తారా? తప్పుడు కేసుల్ని ఎలా ఎదుర్కోవాలో టీడీపీ నేతలకు తెలియదనుకుంటున్నారా? ఎంతమందిని ఇలా అరెస్ట్ చేస్తారు?

**ఎన్నికలు ముగిసిన వెంటనే జగన్ రాష్ట్రం వదిలి పారిపోవడం ఖాయం**

జగన్ రెడ్డి సమయం అయిపోయింది. అతనికి ఇంక మిగిలింది మూడునెలలే అని గుర్తుంచుకోండి. త్వరలోజరగబోయే సార్వత్రిక ఎన్నికలు ముగిసిన మరుక్షణం జగన్ రెడ్డి పెట్టేబేడా సర్దుకొని తాడేపల్లి కొంపకు తాళమేసి రాష్ట్రం వదిలి పారిపోవడం ఖాయం. ఆ విషయం కొందరు పోలీసుఅధికారులు..మరీ ముఖ్యంగా సీఐడీ విభాగం గుర్తుంచుకుంటే మంచిది.

**అచ్చెన్నాయుడు..లోకేశ్..ఇతర టీడీపీనేతలు బీటెక్ రవి..ప్రవీణ్ కుమార్ రెడ్డిని పరామర్శిస్తారు. జగన్ రెడ్డి ఎంతమందిని అడ్డకుంటాడో చూస్తాం**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సహా టీడీపీ ప్రధాన నేతలు రేపోమాపో కడపకు వెళ్లి బీటెక్ రవిని.. అతని కుటుంబాన్ని పరామర్శి స్తారు. ప్రవీణ్ కుమార్ రెడ్డిని వారి కుటుంబాలను కూడా పరామర్శిస్తారు. ఎంతమందిని అడ్డుకుంటారో అడ్డుకోండి. ప్రజల్ని.. ప్రతిపక్షాలను.. మీడియాను భయపెట్టి, దొంగఓట్లతో ఎన్నికల్లో గెలవాలని జగన్ రెడ్డి చూస్తున్నాడు. ఇలాంటి తప్పుడు కేసులు, అరెస్టులతో టీడీపీని అడ్డుకోలేడు. టీడీపీ సైన్యం 60 లక్షలకు పైగా ఉంది. మా కార్యకర్తలు అందరినీ అరెస్ట్ చేయిస్తావా జగన్ రెడ్డి? ఈ ముఖ్యమంత్రి.. వైసీపీ వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని ఇప్పటికే అనేక సర్వేలు చెప్పాయి.

జగన్ రెడ్డి పథకం ప్రకారం సాధిస్తున్న రాజకీయ కక్షసాధింపుల్లో పావులుగా మారి.. తమ జీవితాలు పాడుచేసుకోవద్దని కొందరు పోలీస్ అధికారుల్ని హెచ్చరిస్తున్నాం

ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ కింద జగన్ రెడ్డి అరెస్ట్ అయి 16నెలల జైల్లో ఉన్నాడు. అతను అవినీతి చేశాడని న్యాయస్థానాలు నమ్మాయి. రూ.43వేలకోట్ల జగన్ రెడ్డి అక్రమార్జనను సీబీఐ ఈడీ నిగ్గుతేల్చాయి. అలాంటి వ్యక్తి సిగ్గులేకుండా అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో ఏ తప్పూచేయని చంద్రబాబునాయుడిని అన్యాయంగా 52రోజులు జైల్లో పెట్టాడు. న్యాయస్థానాలకు సమాధానం చెప్పలేక .. చివరకు మా నాయకుడు తప్పు చేశాడని నిరూపించలేక ఈ జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం మల్లగుల్లాలు పడింది. రూ.300 కోట్లు చంద్రబాబు తినేశాడని దుష్ప్రచారం చేయడం తప్ప.. ఆయన ఖాతాకు రూ.300లు వచ్చినట్టు కూడా నిరూపించలేకపోయాడు. లేని ఇన్నర్ రింగ్ రోడ్ పై కేసు పెట్టి దానిలో చంద్రబాబు, లోకేశ్ ల పేరు చేర్చారు. ఫైబర్ నెట్.. మద్యం..ఇసుక అంటూ రోజుకో తప్పుడు కేసు పెడుతున్నారు. జగన్ రెడ్డికి ఊడిగం చేసే కొందరు మంత్రులు ఇంకా కేసులు పెడతాం అంటున్నారు. ఎన్నికేసులు పెట్టినా మా వెంట్రుక కూడా పీకలేరని జగన్ రెడ్డి అండ్ కో గుర్తుంచుకుంటే మంచిది. జగన్ రెడ్డి పథకం ప్రకారం చేస్తున్న కుట్ర రాజకీయాల్లో పావులుగా మారి.. తమ జీవితాలు పాడుచేసుకోవద్దని కొందరు పోలీసు అధికారుల్ని హెచ్చరిస్తున్నాం. సెక్షన్ 307 సహా పలు సెక్షన్లు పెడుతున్న పోలీస్ అధికారులు కచ్చితంగా కోర్టలకు సమాధానం చెప్పాల్సిందే. అంగళ్లులో చంద్రబాబు నాయుడిపై హత్యాయత్నం చేసి.. తిరిగి ఆయనపైనే 307 కేసు పెడతారా? పెళ్లికి వెళ్లిన యనమల రామకృష్ణుడు, చినరాజప్పలపై 307 కేసుపెడతారా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని 70 ఏళ్ల ముసలావిడపై తప్పుడు కేసు పెడతారా? ఇదేనా జగన్ రెడ్డి పాలన... ఇందుకే నా ఇతనికి ప్రజలు 151 సీట్లు ఇచ్చింది? రాష్ట్రంలో చట్టం.. లా అండ్ ఆర్డర్ అమలవుతున్నాయా? అసలు రూల్ ఆఫ్ లా అనేది ఎక్కడైనా అమలవుతుందా? చంద్రబాబునాయుడిపై....ఆయనకు మద్ధతుగా నిలిచిన వారిపై తప్పుడుకేసులు పెట్టించిన చిత్తూరు జిల్లా ఎస్పీ అసలు నిజమైన పోలీసు అధికారేనా? పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పిందే అక్కడ చట్టమా? ఏమనాలి ఇలాంటి వాళ్లని? ఇందుకేనా జగన్ రెడ్డికి ప్రజలు 151 సీట్లు ఇచ్చింది? మార్చి నెలలో జగన్ రెడ్డి రాష్ట్రం వదిలిపోవడం... తాడేపల్లి ఆదేశాలు పాటించి తప్పు చేసిన పోలీస్ అధికారులు మూల్యం చెల్లించుకోవడం తథ్యం.” అని బొండా ఉమా హెచ్చరించారు.

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
**0863-2370444**

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి **08645-230101**

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
**94930657**

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
**0863-2429299**

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
**0863-2119726**

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
**0866-2475087**

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
**9032990138**

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
**87902 27564**

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
**7999959999**

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
**9908188454**

- వీడియో షూటింగ్
హరీష్
**9666643567**

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
**6305479394**

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
**7288851163**

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
**6303728907**

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
**9008640610**

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
**9394139239**
**8143444459**

- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వేలియన్సు కంపెనీ
మంగళగిరి
**040-40038590**

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
**8004252422**

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
**08645-244266**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
**0866-2452129**

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
**0863-2340678**

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్
**001-2489965595**

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
**9959308664**

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
**08645-234002**

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
**789998999**

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
**08645-275239**

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
**994860855**

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహింపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
**9866777439**

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
**0863-999999**

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: **9100669324**

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
**985394613**

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
**0891-2763332**

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
**08645-246878**

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan